తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
25 జూలై 2024
పేజీలు : 08
Follow :

# పల్లెల్లో పడకేసిన పాలన



- కానరాని అభివృద్ధి పనులు..
- ఎరుకుపోతున్న పారిశుద్ధ్యం..
- కంటికి కనిపించని ప్రత్యేక అధికారులు..
- కురుస్తున్న వర్షాలతో దుర్గంధ భరితంగా గ్రామాలు..
- వ్యాధులు ప్రబలే అవకాశం..

**పల్లెల్లో పాలన పడకేసింది. ఎలాంటి అభివృద్ధి పనులు కానరావడం లేదు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పేరుకుపోతుంది. ప్రత్యేక అధికారులు కంటికి కనిపించని పరిస్థితి గ్రామాల్లో నెలకొంది. కురుస్తున్న వర్షాలతో గ్రామాలు దుర్గంధ భరితంగా మారి వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. పాలక వర్గాల గడువు ముగిసి ఐదు నెలలు కావస్తుంది. జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారుల బాధ్యతలను అప్పగించినా పంచాయితీల్లో పాలన గాడి తప్పినట్లయింది. నిధులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలలో ఒక్కో అధికారికి రెండు, మూడు పంచాయితీల నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో వారు చుట్టపు చూపుగానే పల్లెల్లో పర్యటనలు చేస్తున్నారు. దీంతో పల్లెల్లో సమస్యల చిట్టా అంతకంతకూ పేరుకుపోతుంది. ప్రజలు ఇక్కట్లు పడుతుంటే ప్రత్యేక పాలన పేరుతో నెట్టుకొస్తున్నారు.**

**– జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయా గ్రామపంచాయితీలకు ఉన్న ప్రత్యేక అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన పూర్తిగా వైఫల్యం చెందింది. గత జనవరి నెలాఖరున గ్రామాల్లో పాలక వర్గాల గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. పంచాయితీలకు జిల్లా, మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారుల బాధ్యతలను అప్పగించి పాలన సాగిస్తున్నారు. దీనికి తోడు జూలై 4వ తేదీన జిల్లా, మండల పరిషత్ పాలక వర్గాల పదవి కాలాలు సైతం ముగిశాయి. దీంతో జిల్లా పరిషత్ కు ప్రత్యేక అధికారిని, మండలాల కు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇకపోతే కొందరు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా స్థాయి అధికారులకు సైతం రెండు, మూడు గ్రామాలకు ప్రత్యేక అధికార బాధ్యతలు అప్పగించడంతో అధిక భారంతో సతమతమవుతున్నారు. తమ శాఖలోనే తీరిక లేకుండా పనులు ఉండడంతో కొందరు జిల్లా స్థాయి అధికారులు రెండు, మూడు వారాలకు ఒకసారి కూడా గ్రామాలను సందర్శించడంలేదని తెలుస్తోంది.

## గ్రామాల్లో పర్యవేక్షణలు కరువు..

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోతున్నాయి. ఎక్కువ గ్రామాల్లో చెత్త పేరుకుపోతుంది. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పైపులైన్లు చాలా చోట్ల లీకై సక్రమంగా సరఫరా జరగడం లేదు. గ్రామాల్లో స్ట్రీట్ లైట్లు పాడై పోయినా పట్టించుకోవడం లేదని, కనీసం వాటిని బాగు చేయించే నాధుడే లేకుండా పోయారని గ్రామాల్లో ఆరోపణలు వినవస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మురుగు కాల్వల్లో పేరుకుపోయిన మట్టి వల్ల డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వస్తోందని, దీంతో వీధులన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇకపోతే గ్రామాల్లో చెత్త సేకరణకు గతంలో మిగతా 2లో..

# కరీమాబాద్ హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత

- పలు సబ్జెక్టుల లో సాగని చదువులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- ఉపాధ్యాయులను నియమించాలంటూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల విన్నపం



**వరంగల్ బ్యూరో, జూలై 24 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత నెలకొంది. పాఠశాలలు ప్రారంభమై ఇన్ని రోజులైనా విద్యార్థులకు పలు సబ్జెక్టులలో పాఠాలు జరగక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని అనుకుంటున్నా ప్రభుత్వ ఆశయం నీరు గారి పోతున్న పరిస్థితి ఉంది. కరీమాబాద్ ఉన్నత పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్న ఉపాధ్యాయుల కొరత సమస్య గా ఏర్పడింది. ఇక్కడ పనిచేస్తున్న చాలామంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా అదే ప్లేస్ లో తిరిగి ఉపాధ్యాయులు అవసరానికి తగ్గట్టు ఆశించిన మేర రాకుండా ఉండటంతో ఈ సమస్య ఏర్పడుతుంది. పాఠశాలలో సుమారు 561 మంది విద్యార్థులు చదువుకుంటుండగా వారికి సుమారు 22 మంది ఉపాధ్యాయులు అవసరం ఉంది. అయితే 16 మంది ఉపాధ్యాయులు మాత్రమే వర్కింగ్ సాంక్షన్ ఉండగా ప్రస్తుతం నలుగురు ఉపాధ్యాయులు రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండగా ఆరుగురు ఉపాధ్యాయులు డిప్యూటేషన్ మీద వచ్చినట్లు సమాచారం. అయితే అయితే ఈ ఉపాధ్యాయుల మీదనే ఎక్కువ భారం పడుతూ ఉండడం జరుగుతుంది. ఇంకా ఈ పాఠశాలకు తెలుగు ఒక టీచర్, హిందీ ఒకరు, సైన్స్ ఒకరు, ఇంగ్లీష్ టీచర్ ఒకరు, సోషల్ టీచర్ తో పాటు ఒక పీఈటి పాఠశాలకు అత్యవసరంగా ఉంది. కానీ ఇప్పటివరకు ఉపాధ్యాయులను బదిలీపై కరీమాబాద్ పాఠశాలకు పంపించలేని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించిన సంగతి తెలిసిందే. అయితే పాఠశాలకు కావలసిన ఉపాధ్యాయుల కొరత విషయమై సంబంధిత డి ఈ ఓ కు కూడా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవించినట్లు సమాచారం. ఏది ఏమైనా విద్యార్థులు తమ చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే కరీమాబాద్ హై స్కూల్ కు సరిపడినన్ని ఉపాధ్యాయులను పంపించాలని సంబంధిత అధికారులను విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మహిళా శక్తి కార్యక్రమం అమలులో జిల్లా ఆదర్శంగా నిలవాలి

- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం..
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

2




# కేటీఆర్‌ను కలిసిన చారులత

**ఖానాపూర్, జూలై 24 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉట్నూర్ మాజీ జెడ్పిటిసి చారులత రాథోడ్ మర్యాదపూర్వక కలిశారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ ను కలిసిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్ తో పాటు మండల నాయకులు ఉన్నారు.



# మహిళా శక్తి కార్యక్రమం అమలులో జిల్లా ఆదర్శంగా నిలవాలి

- **మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం..**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళాశక్తి కార్యక్రమంపై మండల, జిల్లా మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, డిపిఎం లు, ఏపియంలు, సిసిలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా సమాఖ్యల ద్వారా 13 అంశాలలో వ్యాపారుల నిర్వహణకు అవకాశం ఉన్నదని, మహిళా శక్తి యూనిట్ల ఎంపికపై మహిళా సమాఖ్య సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించడానికి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో 11 మండలాలకు, ఒక జిల్లా సమాఖ్య ఉందని తెలిపారు. 364 గ్రామ సమాఖ్యలు, 8,050 మహిళా స్వయం సహాయక సంఘాల్లో 84,645 మంది సభ్యులున్నారని తెలిపారు. వీటిలో 66 దివ్యాంగుల సంఘాలున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 255.82 కోట్లు బ్యాంక్ లింకేజీ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 61.06 కోట్ల లాక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత పటిష్టమైన వ్యవస్థ మహిళా సంఘాలేనని ఆర్థిక సాధికారత, సంపద సృష్టికి మహిళా సంఘాలు కేంద్రాలుగా మారడం ద్వారా అర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. 13 యూనిట్లు ఏర్పాటు లక్ష్యం కాగా 4,561 మందిని ఎంపిక చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసి, తద్వారా వ్యాపారాలను ప్రోత్సహించి మహిళల ఆర్థిక స్వాలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి ప్రధాన లక్ష్యమని అన్నారు. యూనిఫామ్స్ కుట్టే పనులు పూర్తి అయ్యాయని తదుపరి మాల్స్, ఏజెన్సీల నుండి దుస్తుల ఆర్డర్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ కు సూచించారు. నాణ్యత పాటించడం వల్ల వ్యాపారం వృద్ధి చెందుతుందని, తద్వారా మీరే ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. మన జిల్లాలో ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం, కొడవటంచ దేవాలయాలు, పాండవుల గుట్ట వంటి పర్యాటక ప్రాంతాలున్నాయని అలాంటి జన సంచారం ఉండే ప్రాంతాలలో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పదార్థాల తయారులో నాణ్యత పాటించాలని అన్నారు. ఇష్టపడి పనిచేస్తే చేపట్టిన ప్రతి పని విజయవంతం అవుతుందని, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. ఎంచుకున్న వ్యాపార రంగాలపై గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా శక్తి పథకానికి ఆసక్తి, అనుభవం, చేయాలన్న సంకల్పం ఉన్న లబ్ధిదారులను ఆగష్టు 1వ తేదీ వరకు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో విజయ పాల సేకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తృణ ధాన్యాల తయారును కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నరేష్, గోవింద రావు, డిపిఎంలు, ఏపీఎంలు, సిసిలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండారు మంజుల, కార్యదర్శి స్వరూప, మండల, గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ ప్రతిరోజు నిర్వహించాలి



**ఖానాపూర్ జూలై 24 (జనంసాక్షి) :** అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించాలని సూపర్వైజర్ శ్రీలత అన్నారు. బుధవారం ప్రాజెక్టు పరిధిలోని సత్తెనపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కు పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నిల్వను నియంత్రించాలని సూచించారు.

## లక్ష్మీపూర్‌లో మెడికల్ క్యాంప్

**జైనథ్, జూలై 24 (జనంసాక్షి) :** జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సిజనల్ వ్యాధులు ప్రజలకు ప్రభల కుండ మెడికల్ క్యాంప్ జైనథ్ మండల మెడికల్ ఆఫీసర్ నయనతా తో పాటు లక్ష్మీపూర్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ తోపాటు గ్రామస్తులకు 56 మందికి వైద్య పరీక్షలు చేసి మెడిసిన్ ఇవ్వడం జరిగింది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు గోరువెచ్చని నీటిని వేడి చేసి మంచినీరు తాగాలని లక్ష్మీపూర్ గ్రామస్థులకు వివిధవ్యాధుల పైన అవగాహన కల్పించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఖానాపూర్‌లో..



బెల్లంపల్లిలో..

**ఖానాపూర్ జులై 24 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ్ గంగన్న, పట్టణ శాఖ అధ్యక్షుడు గౌరీకర్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ, నాయకులు బిసి రాజన్న, గోపాల్, సాడిగ ప్రసాద్, మహేందర్, మల్లేష్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, జులై 24, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో బుధవారం మాజీ ఐటీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం బెల్లంపల్లి బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కోఆప్షన్ మెంబర్ షేక్ వాజిద్, సాజిత్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ అలీ, మాజీ కౌన్సిలర్ రాములు, 2వ వార్డ్ ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్, 16వ వార్డు ప్రెసిడెంట్ మద్దెల గోపి, 15 వ వార్డ్ ప్రెసిడెంట్ పైడిమల్ల చంద్రశేఖర్, టౌన్ సీనియర్ నాయకులు సుందర్ రావు, కాంపెల్లి రాజం, బైరం రాజేందర్, గెట్ శ్రీను, ప్రకాష్, టౌన్ మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ సాజిద్, ఎండిఖలీల్, మీర్జా ఖలీల్, నాయకులు దాగం చరణ్, శంభోది సురేష్, రంగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**బోథ్ జూలై 24(జనం సాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం బోథ్ పట్టణ కేంద్రం లోని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్,శ్రీనివాస్,ఎలుక రాజు,ప్రవీణ్,రఫీ, లక్ష్మణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బోథ్‌లో..

# పల్లెల్లో పడకేసిన పాలన

కొనుగోలు చేసిన ట్రాక్టర్లకు నెలవారీ ఈఎంఐలు భారంగా మారాయని తెలుస్తోంది. ట్రాక్టర్లు రిపేర్లకు వస్తే వారాల తరబడి సమయం పడుతుందని ఆయా గ్రామాల ప్రజ లు చెబుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు, విధుల భారంతో వారానికొకసారి అటువైపు కన్నెత్తి చూడటం లేదు.

### వెంటాడుతున్న నిధుల సమస్య

కేంద్ర ప్రభుత్వ నిధులు రెండు నెలలకోసారి మంజూరవుతున్న అవి సరిపోక పంచాయితీలకు ఇక్కట్లు తప్పడం లేదు. పాలక వర్గం ఉన్న సమయంలో అప్పో సప్పో తెచ్చి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునే వారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. బిల్లులు మంజూరైన ప్పుడు తీసుకునేవారని, ఇప్పుడు పంచాయితీల్లో నిధుల లేమితో అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లాలో ప్రస్తు తం మెజారిటీ మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలంతా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతలు పెత్తనం చెలాయిస్తున్నారు. దీంతో ప్రత్యేక అధికారుల పాలనలో స్థానిక రాజకీయ పార్టీ నేతల జోక్యం మితిమీరి పోతున్నది. కానీ సమస్యల పట్ల పట్టించుకునే వారు లేరు. వ్యాధులు ప్రబలే ఈ వర్షాకాల సీజన్‌లో పడకేసిన పాలన ఎలా గాడిన పడుతుంది..? అసలు పడుతుందా.. లేదా..? వేచి చూడాలి మరీ..

## గంజాయి విక్రేతపై కేసు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని నజురుల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల విలేజ్ నెంబర్ 8కి చెందిన వ్యక్తి దిలీప్ కుమార్ గంజాయి విక్రయిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసులు దిలీప్ కుమార్ వద్ద ఉన్న 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర నుంచి గంజాయిని అక్రమంగా తీసుకువచ్చి ఈ ప్రాంతంలోని బెంగాలీలు అధికంగా ఉండే గ్రామాల్లో గంజాయిని అమ్ముతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం దిలీప్ కుమార్‌ను ఈస్గాం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ రామన్ కుమార్ గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్న దిలీప్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**బేల, జులై 24 (జనంసాక్షి) :** బేల మండల కేంద్రంలోని ఐటీడీఏ కు చెందిన జీసీసీ స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారని గొండ్వాణ గంతంత్ర పార్టీ జిల్లా అధ్యక్షులు తుంరం చందర్ షావ్ ఇటీవల గ్రీవెన్స్ లో కలెక్టర్ కు పిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ బేల మండల తహసీల్దార్‌ను ఆదేశించి కబ్జాకు గురైన జీసీసీ స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు కోరారు. బుధవారం మండల తహసీల్దార్ సవాయ్ సింగ్ ఐటీడీఏ జీసీసీ అధికారులతో కలిసి అక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నంబర్ 21 లో ఐటీడీఏ జీసీసీకి చెందిన స్థలాన్ని జీసీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. జీసీసీ స్థలాన్ని ఆక్రమిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జీసీసీ స్థలంలో వెంటనే బోర్డ్ ని ఏర్పాటు చేయాలనీ జీసీసీ అధికారులకు సూచించారు. ఐటీడీఏ జీసీసీ మేనేజర్ రాథోడ్ గులాబ్,జాదవ్ రమేష్ పాల్గొన్నారు.

# తెలంగాణపైన వివక్ష చూపిన కేంద్ర ప్రభుత్వం

- తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి పార్టీ ఎంపీలు రాజీనామా చేయాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి, జులై 24(జనం సాక్షి) :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయమని, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని ముల్కనూర్ లో అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని అన్నారు. బడ్జెట్ పత్రాలను తగలపెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు వుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతన్ సుమారు రెండు గంటల పాటు మాట్లాడినప్పటికీ ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రసంగించలేదు అని మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కు తీవ్ర అన్యాయం జరిగిందని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వ్యవసాయానికి,విద్యారంగానికి, పరిశ్రమలకు, ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానికి,ఆదానికి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం పైన అన్ని రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం పైన పోరాటాలు చేయాలని కోరారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ పైన చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారి డాక్టర్ రెహమాన్...



**భీమదేవరపల్లి, జులై 24(జనం సాక్షి) :** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రెహమాన్ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో వాడవాడలలో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడే వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్న కారణంగా గ్రామంలోని విధులలో నిలిచి ఉన్న నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.నీరు నిల్వ ఉండడం వలన దోమల వృద్ధి చెంది జ్వరాలు వస్తాయన్నారు.వంట పాత్రలు ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు,సీసాలు,టైర్లు లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,ఇంటి పరిసరాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఉండగలమని అన్నారు. ఇంటి పరిసరాల వద్ద చెత్త ఉంచుకోకూడదని,గ్రామ పంచాయతీ చెత్త వాహనం వచ్చి నపుడు అందులో వేయాలన్నారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ రెహమాన్, వైద్య సిబ్బంది కే ఎల్ న్ స్వామి,ఏ స్వరూప,ఎస్ రాజమణి,కే.సునీత, ఎస్.వసంత, జి.కమల పి.స్వరూప గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జింగిటి



**బచ్చన్నపేట జూలై 24 (జనం సాక్షి) :** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన తంగళ్లపల్లి స్వర్ణలత అనారోగ్యంతో మరణించగా మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ 5000 రూపాయలను ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మహాత్మా చారి, దిడ్డిగ రమేష్, అఖిల్ మాల, లు కలిసి మృతురాలి కుటుంబానికి అందించారు ఆపదలో ఉన్న మాకు విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం చేసిన జెంగిటి విద్యనాథ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్,ఉమా సాగర్, సుమన్,వెంకట చారి, సిద్ధులు. నరసింహ చారి. రాములు. శ్రీను తదితరులు ఉన్నారు

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

**జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి**




**వరంగల్ ప్రతినిధి :జూలై 24 (జనం సాక్షి) :** ఈ వ్యవసాయ సీజన్లో రైతాంగానికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉండాలని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లాదుగ్గొండి మండలంలోని నాచినపల్లి సహకార సంఘం పరిధిలోని నాచిన పల్లి, తిమ్మంపేట, తొగర్రాయి ఎరువుల విక్రయ కేంద్రాలను జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి తనిఖీ చేశారు. సహకార సంఘ పరిధిలోని నాలుగు సెంటర్లలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సహకార సంఘం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, సంఘ సీఈవో సోమ ఓంకార్, సంఘ సిబ్బంది మద్దెల సుధాకర్, చొప్పరి రజిని కుమార్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**బచ్చన్నపేట జూలై 24 (జనం సాక్షి) :** బచ్చన్నపేట మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రత్నం మరియు రఘుమూర్తి లను తోటి ఉపాధ్యాయులు .విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గొట్టె కనకయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు బదిలీలు సహజమని ఎక్కడ ఉన్నా అంకితభావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ రజిత మరియు పద్మలు ఉన్నారు

## పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరణ



**పెద్దవంగర జూలై 24 (జనం సాక్షి) :** పెద్దవంగర గ్రామ నూతన కార్యదర్శిగా సర్వీ నరేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే మండలంలో బొమ్మకల్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి వెంకన్న బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు.

## 'డయల్ యువర్ ఆర్టీసీ డిఎం'ను సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ 2 డిపో డిఎం వి.జ్యోత్స్న**



**ములుగు ప్రతినిధి, జూలై 24(జనంసాక్షి) :** గురువారం (నేడు) 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి జ్యోత్స్న తెలిపారు. గురువారం నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని, సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు. 99592 26048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ వి జ్యోత్స్న తెలియజేశారు.

## చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన ములుగు జిల్లా అధ్యక్షుడు బట్ట మురళి కృష్ణ



**నూగూర్ వెంకటాపురం జూలై 24(జనం సాక్షి) :** ములుగు జిల్లా బిసి కార్యాలయంలో హలో బిసి చలో ఢిల్లీ పోస్టర్ ను ములుగు జిల్లా జాతీయ అధ్యక్షులు బట్ట మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బట్ట గోపి, యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు బట్ట మురళి కృష్ణ మాట్లాడుతూ ఢిల్లీ లో జరగబోయే హలో బిసి చోలో ఢిల్లీ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయ వంతం చేయాలనీ కోరారు. పార్లమెంట్ లో బిసి బిల్లు ప్రవేశ పెట్టి చట్ట సభల్లో బిసి లకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 6,7వ తేదీ లలో చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6,7,వతేదీలలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు ప్రతి పక్షం పార్టీల నేతలను వివిధ పార్టీ ఎంపిలను కలసి పార్లమెంట్ బిసి బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. బిసి బిల్లు సాధన కోసం తెలంగాణ ఉద్యమం తరహా లో బిసి ఉద్యమం ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. నిన్న ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు బడ్జెట్ ఇవ్వకపోవడం తో బిసి లకు అన్యాయం జరిగిందని అన్నారు. బిసి లపై సవతి ప్రేమ చూపిస్తుందని మండి పడ్డారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా జేయేసీ అధ్యక్షులు మంజుల బిక్షపతి గౌడ్, మల్లంపల్లి యూత్ అధ్యక్షులు జింక వేణు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కళావేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా బూరుగు రవి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 24 (జనం సాక్షి) :** తెలంగాణ సాంస్కృతిక కళావేదిక జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా స్టేషన్ ఘన్పూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన బూరుగు రవి గౌడ్‌ను నియమించారని రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకం టి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన సాంస్కృతిక కళావేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు రవి మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా కళారూపాలు పాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ యువత మంచి మార్గంలో నడిచేందుకు కృషి చేయడం జరిగిందని అన్నారు.తన ను తెలంగాణ సాంస్కృతిక కళావేదిక జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు నకిరే కంటి కిరణ్ కుమార్ కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్ కి జనగామ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల ఎల్లన్న కి జిల్లా కమిటీ కళాకారులకు, కళాభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బురద ఇలా..నడవడం ఎలా



**వరంగల్ ఈస్ట్, జూలై 24 (జనం సాక్షి)** అడుగు తీసి అడుగు వేయాలంటే బురద కాళ్లకు అంటుకు ంటుంది...అవస్థలు పడాల్సి వస్తుంది.. ఇదేం కష్టం రా నాయనా అనుకుంటూ బాధపడుతున్నారు వరంగల్ నగరంలోని 40 వ డివిజన్ కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల పాఠశాలలోని గ్రౌండ్ నీళ్లమయమయింది. దీంతో బురద పేరుకుపోయింది. ఉదయాన్నే పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ప్రధాన ప్రవేశ ద్వారం నుండి మొదలుపెడితే పాఠశాలలోని గ్రౌండ్ మొత్తం బురదతో ఉండడం ఇబ్బందికరంగా మారింది. విద్యార్థులు లోపటికి వెళ్లాలన్న క్లాస్ రూంలో నుంచి బయటికి రావాలన్న తీవ్ర సౌకర్యంగా ఉంది. అంతేకాకుండా మధ్యాహ్నం భోజన సమయంలో కూడా విద్యార్థులు ప్లేట్లు పట్టుకుని బయటికి వచ్చే క్రమంలో బురదలో పడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ప్రధానోపాధ్యాయులతోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో 2024-25 కేంద్ర బడ్జెట్ పై చర్చ కార్యక్రమం



**వరంగల్ ఈస్ట్, జులై 24 (జనం సాక్షి)** మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2024-25 కేంద్ర వార్షిక బడ్జెట్ పై ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. దేశంలోని అన్ని రంగాల అభివృద్ధికి బడ్జెట్ రూపకల్పన ఉండాలని, పెట్టుబడును ఆదాయ వనరులు సమతూకంలో చూసే విధంగా బడ్జెట్ రూపకల్పన ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు ఎక్కువగా కేటాయించాలని, వచ్చిన నిధులను సక్రమంగా అభివృద్ధి సంక్షేమం కోసం ఖర్చు చేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పదం లేకపోవడం ఈ ప్రాంత అభివృద్ధి పట్ల కేంద్రానికి చిత్త శుద్ధి లేదని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అర్థశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర వార్షిక బడ్జెట్ పూర్తిగా నిరాశ పరిచిన బడ్జెట్ అని, కేవలం అంకెలు గారడి తప్ప బడ్జెట్ కేటాయింపులు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని అన్నారు. డాక్టర్ శేషు మాట్లాడుతూ కేంద్ర వార్షిక బడ్జెట్ ఆదాయం కంటే అప్పులకే ఎక్కువగా కేటాయించారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విడనాడి, అనుత్పాదకరంగాలకు బడ్జెట్ కేటాయింపులు ఎక్కువగా ఉన్నాయని అన్నా రు. ఇది దేశ ప్రజా సంక్షేమానికి పెద్దగా ఉపయోగపడని బడ్జెట్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్. ఆర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరి శంకర్, డాక్టర్ బిక్షపతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యా రంగానికి మొండిచేయి




**వరంగల్ ఈస్ట్, జూలై 24 (జనం సాక్షి)** కేంద్ర బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం విద్యారంగానికి మొండి చేయి చూపించిందని భారత విద్యార్థి ఫెడరేషన్ - ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు ఈరోజు జిల్లా కేంద్రంలోని రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం కనీసం నిధులు కేటాయించలేదని అన్నారు బడ్జెట్ ప్రసంగంలో ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయాల వరకు ఒక్క మాట కూడా లేదని కేంద్ర ప్రభుత్వం విద్య పట్ల ఆసక్తి లేనట్టు కనబడుతుందని అన్నారు విద్యారంగానికి కనీస పది శాతం నిధులు కేటాయించాలని విద్యా కమిషన్లు సూచించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు ప్రస్తుత బడ్జెట్లో విద్యకు కేంద్ర ప్రభుత్వం 3.06% నిధులు కేటాయించిందని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యకు తక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు విద్యకు తగిన నిధులు కేటాయించకుండా నాణ్యమైన, సమానమైన విద్యను అందించలేరని దీనివలన పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలాగా బిజెపి ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు దీనివలన విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ చేసే దిశగా బిజెపి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు ఉన్నత విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ సంస్థలకు దారదత్తం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉన్నదని అన్నారు కావున ఇప్పటికైనా ఈ బడ్జెట్ సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని అన్నారు అదేవిధంగా రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో అంతా బురదమయంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ఇక్కడ ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు లేనియెడల పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో శివచందర్, సాయి, కార్తీక్, లిఖిత్, శ్రీనివాస్, ఖాజా పాషా, హైమత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రేగొండ,జూలై24(జనం సాక్షి)** బీఆంఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా మండల అధ్యక్షుడు అంకం రాజేంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుప ుకున్నారు. అనంతరం ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కోలేపాక బిక్షపతి, పార్టీ కార్యకర్తలు రూపురెడ్డి చంద్రారెడ్డి, రియాజ్ పాషా,గోగుల చంద్రారెడ్డి,ఏనుగు లింగారెడ్డి,గుర్రాల సుమన్ రెడ్డి,బల్ల రాజిరెడ్డి,యూత్ నాయకులు ఎడ్ల అనుష్ రెడ్డి,దాట్ల రాజేందర్, తాళ్లపల్లి చింటూ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,బొల్లారపు రాజు, టీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మైస విరాజ్ , గౌష్ పాషా, మైస సృజన్,రొంటాల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

## హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**తొర్రూరు టౌన్ :జూలై 24( జనం సాక్షి)** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం సందర్భంగా తొర్రురు పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు కేకును తినిపించుకొని కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు తొర్రురు పట్టణ నాయకులు , బిఆర్ఎస్ మండల నాయకులు, సోషల్ మీడియా నాయకులు,యూత్ నాయ కులు,యువజ న నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**భైంసా జూలై 24 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక ఎన్.అర్ గర్డెన్లో బి.ఆర్.ఎస్ ముదోల్ తాలూకా సమన్వయ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ ,మండలాల నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయగా,పలువురు రక్త దానన్ని చేశారు. అనంతరం కిరణ్ కొమ్రేవార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఆయన అలుపెరగని పోరాటం చేయాలని, భవిష్యత్తులో మరిన్ని రాజకీయ పదవులు అనుభవించాలని,తాము తలపెట్టనున్న ప్రతి పోరాటకార్యక్రమంలో తాము భాగస్వాములుగా ఉంటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలల అధ్యక్షులు ఎన్నెల అనిల్, పాస్క్ చైర్మన్ గంగా శ్యాం, దత్తత్రీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మలహార్, జులై 24(జనంసాక్షి)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మంథని మాజీ శాసనసభ్యులు మంథని నియోజక వర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మలహార్ రావు మండల కేంద్రం లోని తాడిచర్ల లో హనుమాన్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరీ హరీష్,తాడిచేర్ల గ్రామ శాఖ అధ్యక్షుల అన్నమనేని మధుసూధన్ రావు, రాజేశ్వర రావు,కామ బాపు,బూడిద సతీష్,మెనం రాకేశ్, కొరవెన సురేష్,చిగురు శేఖర్ ,శ్రీధర్,నిఖిల్,సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శంభునిపేట లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ ఈస్ట్, జులై 24 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని శంభునిపేటలో బుధవారం 41,42 డివిజన్ల బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ హాజరయ్యారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం సంజీవ, టి రమేష్, బి రవి, సతీష్, భాస్కర్, తిలక్, నరేష్ శ్రీపాల్,రాధిక, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరే, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఆవిష్కరణల పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పనితీరు కనబరిచేవి, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆవిష్కరణలను ప్రభుత్వం వినియోగించుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టి ఎస్ ఐ సి) గ్రామీణ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, రాష్ట్రమంతటా గ్రామీణ స్థాయి నుంచి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించి, ఆవిష్కర్తలను వెలికితీసి, ప్రోత్సాహం కల్పించే విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. మనం రోజు చేసే కార్యకలాపాలకు సంబంధించి పరిష్కరించేందుకు ఈ ఆవిష్కరణలు దోహదపడతాయని అన్నారు.మీ ఆవిష్కరణ వివరాలు 91006 78543 నంబర్ కు వాట్సప్ చేయాలని, ఇతర వివరాలకు జిల్లా ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జి జాడి నరేందర్9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్యల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా

## వన మహోత్సవ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలిసు కార్యాలయంలో పోలిసు అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పి కిరణ్ ఖరే మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు ముందుడాలని, ప్రతి పోలిసు స్టేషన్ పరిధిలో నిర్ధేశిత మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**భైంసా జూలై 24 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైం సా కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక ఎన్.అర్ గర్డెన్లో బి.ఆర్.ఎస్ ముదోల్ తాలూకా సమన్వయ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ ,మండలాల నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయగా,పలువురు రక్త దానన్ని చేశారు.అనంతరం కిరణ్ కొమ్రేవార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఆయన అలుపెరగని పోరాటం చేయాలని, భవిష్యత్తులో మరిన్ని రాజకీయ పదవులు అనుభవించాలని,కేటీఆర్ ప్రతిపక్ష పోరాట కార్యక్రమంలో తాము భాగస్వాములుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండలల అధ్యక్షులు ఎన్నెల అనిల్, పాక్స్ చైర్మన్ గంగా చరన్,కొర్వ శ్యాం, దత్తత్రీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

**నిర్మల్ బ్యూరో, జులై 24,జనంసాక్షి,** పట్టణంలోని కావేరీ నగర్, ధ్యాగవాడ కాలనీల్లో బుధవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా కావేరి నగర్ కాలనీ వాసులు అప్పాల ప్రభాకర్ ఆధ్వర్యంలో బాండ్ మేలలతో మహిళలు, బోనాలు నెత్తిన పెట్టుకొని భారీ ఊరేగింపుగా మహాలక్ష్మి ఆలయం వరకు బయలుదేరి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. మహాలక్ష్మీ అమ్మవారికి గంగా జలలతో శుద్ద చేసి అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవతలను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో వన్నెపన్ని శివకుమార్, చిరంజీవి, అడుముల్ల శ్రీనివాస్, కట్,కిషన్,శంకర్,మహిళలు, ఆయా వార్డుల సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు



# వీధి కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడాలి



**టేకుమట్ల.జూలై24(జనంసాక్షి)**వీధి కుక్కలు చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు రోజు రోజుకు ఏదో ఒకచోట దా డిచేస్తూ నే ఉన్నాయి.ఇటీవలే రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో ని దళిత కాలనీలో ఇంట్లో నిద్రపో తున్న వృద్ధాప్యంలో ఉన్న ఆకునూరి చంద్రమ్మ పై వీధి కుక్కలు దాడి చేయగా ఆమె తీవ్ర గాయాలతో ఎంజీఎం లో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది. గత పది రోజుల క్రితం మండల కేంద్రంలో ఎర్ర వెల్లి నరేష్ ఇంట్లో నిద్రిస్తుండగా వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినవి ఇలా రోజురోజుకు ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక కాలనీలో వీధి కుక్కలు దాడి చేస్తూనే ఉన్నాయి.వాటి నివారణకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా జిల్లా ఉన్నత అధికారులు నిర్లక్ష్యం చేస్తా ఉన్నారు.గ్రామాలలో వీధి కుక్కల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కుక్కల దాడిలో గాయపడిన కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్,జిల్లా డిపిఓ తక్షణమే స్పందించి గ్రామాలలో వీధి కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బచ్చన్నపేట మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు




**బచ్చన్నపేట జూలై 24 ( జనం సాక్షి)** ఐటీ శాఖ మాజీ మంత్రి .బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణను ఐటీ రంగంలో భారతదేశంలోనే ముందువసలో నిలబెట్టిన వ్యక్తి కేటీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్లా పూర్ణచందర్ , మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి. మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్ , మాజీ ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్ , పట్టణ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్. పందిపల్లి సిద్దిరాంరెడ్డి , ఈదులకంటి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి , బొమ్మెన సందీప్ గౌడ్ , ఎండి జావిద్ , బోడిగం గోవర్ధన్ రెడ్డి ,కవ్వం కర్ణకర్ రెడ్డి , ఎండి కైసర్ , వడ్డేపల్లి యకం రెడ్డి , మార్క బిక్షపతి , ఎండి మున్నాభాయ్ , నరసింహ చారి , గుర్రాల అనిల్ రెడ్డి , బొడిగం శ్రీపాల్ రెడ్డి , కక్కర్ల విజయ్, కవ్వం దిలీప్ రెడ్డి , జిల్లెల్ల కరుణాకర్ రెడ్డి ఉన్నారు

# కుంటాల జలపాతనికి దులపల్లి ట్రైని ఎఫ్బిఓల సందర్శన



**నెరడిగొండ జులై23( జనం సాక్షి)** రాష్ట్రంలోనే ఎత్తైన కుంటాల జలపాతానికి బుధవారం రోజున అటవీశాఖ ఏసీడి రామ్మోహన్ ఆధ్వర్యంలో దులపల్లి అకాడమీ నుండి 35వ బ్యాచ్ కు చెందిన 33మంది ట్రైనీ ఫారెస్ట్ బిట్ ఆఫీసర్స్ మండలంలోని కుంటాల జలపాతాని సందర్శించి జలపాతం అందాలను వీక్షించారు.కుంటాల జలపాతం అభివృద్ధి ప్రాముఖ్యత విశిష్టత,అటవీ రక్షణ సిరిచేల్మ రేంజ్ గురించి ఎఫ్ఆర్ఓ గణేష్ వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ వసంత్ ఎఫ్బిఓ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్



**బెల్లంపల్లి, జులై 24, (జనంసాక్షి )**వరద బాధితులను ఆదుకుంటామని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లిలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గెల్లి వంశీకి చెందిన ఇల్లు కూలిపోవడంతో పది కోళ్లు చనిపోవడంతో పాటు కుటుంబ సభ్యులకు గాయాలు కావడంతో ఆయన సందర్శించి పరామర్శించారు. కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. జరిగిన విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ద్రుష్టికి తీసుకువెళ్లారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు కట్టించేలా చూస్తానని బాధితులకు భరోసా కల్పించారు. వరద బాధితులకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అండగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా అధికారులతో సమన్వయం చేసుకొని ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# నిశేధిత గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు



**కాగజ్ నగర్ జూలై 24 (జనం సాక్షి)** కాగజ్నగర్ మండలం లో ప్రభుత్వ నిషేధిత గం జాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం కాగజనగర్ మండలం లోని ఈస్గాంలో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్గాంలోని విలేజ్ నంబర్ 8 లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల లో గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ మండల్ ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి 200 గ్రాములు లభ్యమయ్యాయి. సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి ఈస్గాం పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. వాటి విలువ రూ. 6000/- గా ఉంటుందని, గంజాయి నీ మరియు నిందితున్ని ఈస్గాం పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు.ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ. వెంకటేష్ పీసీ లు మధు, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రామకృష్ణాపూర్, జూలై 24 (జనం సాక్షి)** :బిఆర్ఎస్ పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ చెన్నూరు ఇం చార్జ్ డా. రాజరమేష్, పట్టణ ఇం చార్జ్ కంభగోని సుదర్శన్ గౌడ్ లు మాట్లాడుతూ కేటీఆర్ రాష్ట్రానికి మంత్రిగా ఎన్నో సేవలు చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పేరు వినబడేలా చేశారన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు. పార్టీ మారే వారితో ఒరిగేదేమిలేదని, తిరిగి మళ్ళీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తంచేశారు. అనంతరం స్థానిక శివాజీ నగర్ ఇంచార్జీలుగా బొమ్మ భూమయ్య గౌడ్,రమేష్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత పై ప్రత్యేక అవగాహన



**ఖానాపూర్ జూలై 24 (జనంసాక్షి)** మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా సాధి కారతపై కేంద్ర మిషన్ శక్తి ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. బుధవారం ఈ సందర్భ ంగా మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ మౌనిక మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులకు భారత న్యాయ సంహిత చట్టాలు, బాలల హక్కులు, లింగ అసమానత్వం, వివక్షత, బాల్య వివాహాలు, సఖి సేవలు లాంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ తో పాటు పాఠశాల సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు శైలజ, సఖీ సిబ్బంది లావణ్య, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న మాజీ సర్పంచ్



**బచ్చన్నపేట జూలై 24 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలం మండల కేంద్రా నికి చెందిన తంగళ్ళపల్లి స్వర్ణలత అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం ఉద యం మరణించగా ఈ విష యాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ఆయన మృతురాలి కుటుంబాన్ని పరమర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం ఆ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మా చారి, ప్రధాకార్యదర్శి కర్రే నరేష్,పంబాల రాములు, కాం గ్రెస్ సీనియర్ నాయకులు బాలన్లపల్లి అంజయ్య, కంటెమ్ కరుణాకర్,అఖిల్ మాల,అభి వర్మ, నర్సింగ గణేష్,వివేచన్,సన్నీ,రవి ప్రసాద్, విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు ఉన్నారు

# మోడల్ కాలనీలో సీసీ రోడ్లు లేక బురదమయమైన రోడ్లు

## రోడ్డుపై నాట్లు వేస్తూ నిరసన తెలిపిన మహిళలు

**స్టేషన్ ఘన్పూర్ , జులై 24 , (జనం సాక్షి ) :**మండల కేంద్రంలోని మాడల్ కాలనీలోని 8, 9 వార్డుల్లో నేటికీ సీసీ రోడ్లు లేక పోవడంతో రోడ్లన్నీ బురద మయ మయ్యాయని రోడ్లపై నడవలేని పరిస్థితి ఉందని కాల నీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురద రోడ్ల పైన కాలనీ మహిళలు నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వర్షానికి రోడ్లన్నీ బురద మయమై నడవలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని బురద రోడ్డులో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందనిఅన్నారు.ఇప్పటికైనా గ్రామ పంచా యతీ అధికారులు పట్టించుకుని మోడల్ కాలనీ ఉన్న రోడ్లన్నింటికీ సీసీ రోడ్లు మంజూరు చేయించి సీసీ రోడ్లు వేయాలని అన్నారు. వీటితోపాటు సైడ్ డ్రైనేజీ కూడా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మీనాచారి, సతీష్, స్వామి, గణేష్, భీమేష్, పద్మ, రేణుక, శారద, స్వరూప, రాజేశ్వరి, రాజమ్మ తదితరు లు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్ , జులై 24 , ( జనం సాక్షి ) :**తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి,మున్సిపల్ శాఖ మంత్రి , రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ లోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సెంటర్ దగ్గర స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ మండ ల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కేటీఆర్ 48వ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని కేటీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా డాక్టర్ తాటికొండ రాజయ్యమాట్లాడుతూ కేటీఆర్ నేటి యువతరానికి ఆదర్శం,ఆయన కృషి వల్ల తెలంగాణ రాష్ట్రం ఐటీ విభాగంలో ఎంతగా అభి వృద్ధి చెందిందో ప్రతి ఒక్కరికీ తెలుసు,కేటీఆర్ 48వ పుట్టిన రోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్ష లు తెలియ జేస్తూ,జీవితంలో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూన్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, నాయకులు ఆకుల కుమార్,తాటికొండ సురేష్ కుమార్,మహేందర్ రెడ్డి, ఆగారెడ్డి, ఇనుగాల నరసింహారెడ్డి, బాబు, కనకం గణేష్,చల్లా చందర్ రెడ్డి, లకావ త్ చిరంజీవి నాయక్, మారేపల్లి ప్రసాద్,తాటికొండ రమేష్, ఏసుబాబు,పొన్న రంజిత్ కుమార్, గుర్రపు ప్రవీణ్, జయపాల్, గుండె మల్లేష్, చింత శ్రీనివాస్, ఆకారపు అశోక్ మండలంలో ని ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు,సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది పవన్ ను ఎస్సై దూషించటం ఖండిస్తున్నాం

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి




**నర్సంపేట జూలై 24 ( జనం సాక్షి)**నర్సంపేట పట్టణ ంలోనీ కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వం ర్యంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నర్సంపేట బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి మాట్లాడుతూ నల్లబెల్లి ఎస్ఐ బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయ వాది అయిన బోట్ల పవన్ ను పోలీస్ స్టేషన్ నందు అనుచిత వ్యాఖ్యలతో పరుష పదజాలంతో వ్యాఖ్యానిం చడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారు డివిజన్ వ్యాప్తంగా తమ విధులకు బైకాట్ చేస్తున్నామని తెలిపారు. దీంతో నర్సంపేట ఏసిపి వారి నుంచి అపాలజీ కోరడంతో తమ బైకాట్ ను విరమించుకుంటున్నామని తెలియజేశారు. పరుష పదజాలంతో న్యాయవాదిని దూషించడం సరైనది కాదని ఎస్ఐ పే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్వకేట్ పవన్ పై నల్లబెల్లి ఎస్ఐ మిస్ బిహేవియర్ చేయడంను తీవ్రంగా ఖండించారు. గత పది సంవత్సరాలలో న్యాయవాదులపై ఇలా జరుగుతున్న తరుణంలో నూతన ప్రభుత్వం నూతన పాలకులు వచ్చిన ఇలానే జరుగుతుండడం బాధాకరమని అన్నారు. పోలీసు వ్యవస్థలో మార్పులు సమూలంగా తీసుకురావాలని ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని మాటల్లో కాకుండా చేతుల్లో చూపెట్టాలని అన్నారు. న్యాయవాదుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఈ ఘటనను చూస్తే అర్థమవుతుందన్నారు. ఇలా రాజ్యాంగ విరుద్ధంగా ఒక న్యాయవాదిపై పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలతో దూషించడంను ఖండిస్తూ ఎస్సై పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 19, 21 ల ప్రకారం సమానత్వ హక్కు జీవించే హక్కును బావ ప్రకటన స్వేచ్ఛ హక్కులు కల్పించిన వారి హక్కులకు భంగం కలిగించేలా కొంతమంది పోలీసులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన దాడులు హింసలు కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లో మళ్లీ మళ్లీ న్యాయవాదులపై హింసలు దాడులు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇంకా ఇలాంటి దాడులు పునరావృతం అయిన న్యాయవాదుల హక్కులకు భంగం కలిగించేలా చేసిన తెలంగాణ కోసం ఉద్యమము ఏ విధంగా ఉద్యమం చేసామో ఆ విధంగా మరో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తండా సారంగపాణి, కొమ్ము రమేష్ యాదవ్, నరసింహ రావు, మోటాం రవి, వీరేశం, సంజీవ కుమార్, రంగనాథ్, కిరణ్, శ్రీనివాస్, సుజాత రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి జులై 24 (జనం సాక్షి):** బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వ ర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రెడ్డి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని ఆశాభావం వ్యక్తం చేసాడు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగా చారి, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారావు, మాజీ ఎంపీటీసీ జన్ను జయ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మండల నాయకులు బోట్ల ఎల్లస్వామి, ఓదెల రవి, గుమ్మడి వేణు, గోనెల నరహరి, తిప్పారపు రాంబాబు, ఆకుల సాంబారావు, యూత్ ప్రధాన కార్యదర్శి గన్నారం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఎమ్మెల్యే గారి తాలూకా

**బచ్చన్నపేట జూలై 24 ( జనం సాక్షి)** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్నటువంటి సేవలు . ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాదులోని నీలిమ హాస్పిటల్ లో పేదలకు చేస్తున్నటువంటి సేవలను గుర్తించిన జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు బందెల దయాకర్ రెడ్డి తన స్కూటీ నెంబర్ ప్లేట్ పై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోటో కొట్టించి పక్కన జనగామ ఎమ్మెల్యే తాలూక వ్రాయించుకొని అభిమానం చాటుకున్నాడు. అది చూసిన ప్రజలు అభిమానం అంటే ఇలా ఉండాలి రా అంటున్నారు

# మత్తు పదార్థాలను సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

## ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు




**స్టేషన్ ఘన్పూర్, జులై 24 , ( జనం సాక్షి ) :**గంజాయి, మాదక ద్రవ్యాలు, నాటు సారా యి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తు ను అంధకారం చేసుకోవద్దని స్టేషన్ ఘనపూర్ ప్రొబిష న్ అండ్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రావు అన్నారు. జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జనగాం ఆదేశా ల మేరకు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో స్టేషన్ ఘన్పూర్ ప్రొబీషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ జి భాస్కరరావు ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ పోలీసులతోకలిసి గంజాయి,మాదక ద్రవ్యా లు,నాటు సారాయిపై అవగాహనసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియో గం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని,ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని అన్నారు. ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్నత చదువు లు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బాని సలుగామారడంతో తల్లిద ండ్రులు ఎంతో బాదపడుతు న్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురిం చి ఒక్కసారి ఆలోచించాలనిఅన్నారు.మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంద ని యువత గ్రహించాలని,మీ తోటి మిత్రులు గంజాయి ని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని అన్నా రు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రాజమౌళి, పోలీసులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, ఎక్సైజ్ సిబ్బంది ఎండి సలీం, ఎండి యాకూబ్ పాషా, వి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల జులై 24 (జనంసాక్షి** మండల కేంద్రంలో బుధ వారం బి ఆర్ఎస్ పార్టీ వర్కి ంగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామా రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,బాణాసంచా కాల్చి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని మాట్లాడుతూ యువనాయకుడు తెలంగాణ రాష్ట్రము ని పదిహేళ్ల పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనుడు అని అన్నారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ముందు ముందు భవిష్యత్తు లో రాష్ట్రం ని అభివృద్ధి పదం లో సాగించాలని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్, అల్లం రవీందర్, టౌన్ పార్టీ, యూత్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, మాసు రమేష్,పార్టీ జిల్లా, మండల నాయకులు పిట్ట సురేష్, పాంబ్రాల వీరాస్వామి,రమణచారి,పెరుమండ్ల రవి,కోడెల రాయమల్లు,జెట్టి కుమార్, అశోక్ రెడ్డి, మహేందర్, భైరం భద్రయ్య,నోముల నాగరాజు, జంబూల తిరుపతి,శివాజీ,కొడారి రవి, లడ్డు రాజు,పుల్ల సుమన్, కనకం తిరుపతి, మర్రి నరేష్, నందకుమార్,నరేష్, కట్కూరి రాజేందర్,మొలుగురి రాకేష్, దాసరపు సృజన్,ఆరెపల్లి సమ్మయ్య,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు ఎఐటియుసి శిక్షణ తరగతులు



**నెరడిగొండ జూలై24(జనంసాక్షి)** ఏఐటియుసి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ శిక్షణ తరగతులు ఆదిలాబాద్ జిల్లా యాదవ సంఘం భవన్లో ఏఐటీయూసీ శిక్షణ తరగతులు ఈ నెల 27,28తేదీల్లో నిర్వహించడం జరుగుతదని, ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ హాజరవుతున్నారని,ప్రతి మండల్లో అధ్యక్షులు కార్య దర్శులు తప్పక ఈ క్లాసెస్ కు రావాలని మీ ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య పేర్కొన్నారు .ఏఐటి యుసి రాష్ట్ర పిలుపుమేరకు ఈ శిక్షణ తరగతులు జరగనున్నాయి.మండల అధ్యక్షులు కార్య దర్శులు ఈ శిక్షణ తరగతులకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# చంద్రశేఖర్ పోరాట స్ఫూర్తితో ప్రజల తరపున నిలబడదాం



**గంగారం జులై 24 (జనం సాక్షి)**ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మొత్తం మెరుగైన సమాజం కోసం జరుగుతున్న పోరాటంలో చంద్రశేఖర్ ఉద్యమ స్ఫూర్తితో నిలబడదామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. నేడు మండలంలోని కొడిసేలమిట్ట, పందెం,గంగారం గ్రామాలలో రాయల చంద్రశేఖర్ సంతాప సభలను జరిపారు.ఈ సభలకు ముఖ్య అతిథిగా హాజరైన చంద్రన్న ప్రసంగిస్తూ 70 ఏళ్ల జీవితంలో 55 ఏళ్లు ప్రజా పోరాటాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు చంద్రశేఖర్ అని అన్నాడు. ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గుడాలలో, కొండరెడ్ల ఇండ్లలో,గిరిజన, దళిత బడుగు వర్గాల కుటుంబాలలో సభ్యుడిగా ఉన్నాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతంలో ఉన్న వనరులను ముఖ్యంగా కనిజ సంపదన ఈ ప్రాంత ప్రజలకు దక్కకుండా కార్పొరేట్ కంపెనీలకు దార దత్తం చేస్తుందని అన్నా రు. మరోవైపు ఏజెన్సీ ప్రాంత ప్రజలు పేదరికంతో ఆకలి చావులకు గురవుతున్నారని విష జ్వరాలు ప్రబలి వైద్యం అందక చనిపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అడవి ప్రాంత వనరులు ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధికి వినియోగించాలని జరుగుతున్న పోరాట లలో వందల వేల మంది అమరులైనారని కొనియాడారు. ఆ బాటలో రాయల చంద్రశేఖర్ నడిచాడ కొనియాడారు. దేశవ్యా ప్తంగా రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని జరుగుతున్న కిసాన్ సంయుక్త మోర్చా పోరాటంలో చంద్రశేఖర్ ఆలిండియా కో కన్వీనర్ గా పనిచేస్తున్నాడని అన్నారు.ప్రమాదకరమైన రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను దొడ్డిదారిన తీసుకొస్తున్న మోడీ సర్కార్ విధానాలపై పోరాడుతున్న ఈ తరుణంలో చంద్రశేఖర్ అకాల మృతి తీరని లోటు అని అన్నారు. పార్టీ గంగారం, కొత్తగూడెం మండలాల కార్యదర్శి పూనం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై శ్రద్ధ లేదని అన్నారు.పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రాజకీయ విలువలను ధ్వంసం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహబూ బాబాద్ డివిజన్ నాయకులుఈక బిక్షం, మండల నాయకులు కురసం రంగయ్య జోగరాములు, సురేష్, నాగేశ్వరరావు, వీరస్వామి, లక్ష్మణ్, మురళి, శ్రీను, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నార్

# బదిలీపై వెళ్లిన కార్యదర్శికి సన్మానం



**బెల్లంపల్లి, జులై 24, (జనంసాక్షి )**బెల్లంపల్లి ని యోజకవర్గం నెన్నెల మం డలం నందుల పల్లి పంచా యతీ కార్యదర్శి పద్మనాభం ఘన్పూర్ గ్రామ పంచా యతీకి బదిలీ కావడంతో బుధవారం తాజా మాజీ సర్పంచ్ బోయిని మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పదేళ్లుగా నం దుల పల్లి గ్రామం పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టి గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం బదిలీపై నందులపల్లికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి సరిత ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.నర్వాయి పేటలో...బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం నర్వాయి పేట పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్ కు బుధవారం కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ డీసీసీ మెంబర్ లావుడ్య రమేష్, నాయకులు కేలోత్ బిక్య నాయక్, పాల్త్య సీతారాం, పాల్త్య సురేష్, కున్సోత్ జగ్మాల్ నాయక్, లావుడ్య స్వామి, హర్ష నిలయ, లావుడ్య శ్రీనివాస్ అల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు



**వరంగల్ ఎంజీఎం జులై 24(జనం సాక్షి):** అప్రమత్త డ్రైవింగ్ తో ప్రమా దాలు నివారించవచ్చునని హనుమ కొండ డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ అధికారి జి వేణుగోపాల్ అన్నారు. ఈ నెల 24 నుండి 30 వరకు నిర్వహిస్తున్న ప్రమా ద రహిత వారోత్సవాల సందర్భంగా హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.హనుమకొండ డిపోలో బుధవారం జరిగిన ప్రారం భ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో రోడ్డు సంకేతాలతో పాటు ఎదుటి వాహన కదలికలను కూడా గుర్తించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి కిషోర్ బాబు, హనుమకొండ ఆర్టిసి డిపో ట్రాఫిక్ సూపర్వైజర్ నజియా సుల్తానా, మెకానికల్ సూపర్వైజర్ వి చంద్రశేఖర్, డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లను శాలువాతో సన్మానించారు.

# జర్నలిస్టులను బెదిరించిన వారిపై చర్య తీసుకోవాలి



**భైంసా జూలై 24 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,ఆదిలాబాద్ టీవీ9స్టాఫర్ నరేష్ ను బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి అనుచరులపై చర్య తీసుకోవాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో మరియు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పుప్పాల దేవి దాస్, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులుప్రమోద్ రెడ్డి డి మాండ్ చేశారు.బుధవారం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బైంసాలో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం అందించిన సందర్భంగా వారు మాట్లాడారు. రాజకీయ వార్తలు రాస్తే ఇష్టనుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇకనైనా తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వారిపై తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామ న్నారు. నిరసన కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అంతా పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కాసిపేట జులై 24 (జనం సాక్షి)** టిఆ ర్ఎస్ పార్టీ వర్కి ంగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వ ర్యులు కల్వ కుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాసిపేట మండ లంలోని కొండాపూర్ యప, కాసిపేట, దేవా పూర్ లో బీ ఆర్ఎస్ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణా రెడ్డి ,మాజీ ఎంపీటీసీ రామచందర్,మాజీ సర్పంచ్లు అజ్మీరా తిరుపతి,కుడ్మెత విజయ లక్ష్మి పెంటూ,మండల పార్టీ సెక్రటరీ మోటూరి వేణు,వైస్ ప్రెసిడెంట్ దుర్గం శేఖర్ సీనియర్ నాయకులు వాసుదేవ్,లంక లక్ష్మణ్, చింతల భీమయ్య,సక్రియ నాయక్ పార్టీ అధ్యక్షులు కంది ధర్మయ్య, పేరం మల్లేష్,మాజీ ఉప సర్పంచ్లు పోడేటి సుమన్ గౌడ్,ఆడే జనార్ధన్,రాజేష్ నాయకులు మంగా శ్రీకాంత్, బీంరావు ,రమేష్,రామన్న,లచ్చన్న,పెంటు రవి,రాజన్న, మధుకర్, ఆనంద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## భైంసా డిపో లో ప్రమాద రహిత వారోత్సవాలు



**భైంసా జూలై 24 జనం సాక్షి** తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భైంసా డిపో నందు బుధవారం రోజు "ప్రమాద రహిత వారోత్సవాలను" పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ గౌస్ ఆధ్వర్యం లో ప్రారంబించటం జరిగినది.సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు. అలాగే డిపో నందు ప్రమాద రహిత డ్రైవర్స్ ని అభినదించటం జరిగినది.డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ డ్యూటీ నందు అప్రమత్తంగా ఉండాలని ప్రతీ వ్యక్తి వెనుకాల ఒక కుటుంబం ఆదరపడుతుంది కావున డ్రైవింగ్ చేయునపుడు ప్రశాంత వాతావరణంలో డ్యూటీ చేస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేరాలని కోరడం జరిగినది.ఈ ప్రమాద రహిత వారోత్సవాలు వారం రోజుల పాటు నిర్వహిస్తామని చెప్పటం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గౌస్ డిపో మేనేజర్ హరిప్రసాద్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత చందు హెడ్ కానిస్టేబుల్ భగవంత్ రావు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వం అందిస్తున్న పండ్ల తోటల రాయితీ నీ సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల జూలై 24 (జనంసాక్షి)** అరటి ,బొప్పాయి, జామ, మామిడి, ఆయిల్ ఫామ్ కి ప్రభుత్వం అందిస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి ఏ సునీల్ అన్నారు. బుధవారం మండలంలోని చల్లగరిగా గ్రామంలో పర్శ సరస్వతి అనే రైతు పెట్టిన డ్రాగన్ ఫ్రూట్ తోటను, ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించి వివిధ సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటలో మొదటి మూడున్నర సంవత్సరాల వరకు అంతర పంటల సాగుకు అవకాశం ఉండడంతో పాటు రాయితీ ఉద్యాన శాఖ అందిస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగుపై మిగిలిన రైతులు ముందుకు రావాలని అన్నారు. వారి వెంట ఆయిల్ ఫామ్ ప్రతినిధులు అరవింద ,శ్రవణ్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ ప్రతినిధి: జులై 24 (జనం సాక్షి)** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం వరంగల్ జిల్లా లోని దుగ్గొండి మండలం గిర్నిబావి పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేశారు. మండలంలో పలు గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ సర్పంచుల ఎంపీటీసీలుటి,ఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుకినేరాజేశ్వరరావు , పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ ఎంపీపీ కోమల భద్రయ్య దుగ్గొండి మండలం ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ క్లస్టర్ బాధ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

**బెల్లంపల్లి, జులై 24, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని కొత్త పట్టాదారు రైతులు 2024 జూన్ 28వ తేదీ వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు 2024 ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామగిరి శ్రీకాంత్ సూచించారు. ఇప్పటివరకు కూడా రైతు బీమా చేసుకోలేకపోయిన రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలన్నారు. రైతు బీమా దరఖాస్తుకు రైతు బీమాకు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరి అన్నారు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగి ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమా దరఖాస్తులతోపాటు గతంలో భీమా చేసుకున్న రైతుల బీమా లో మార్పులు చేర్పులు, ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పులు జులై 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఫారాలతో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు.

## సమాజంలో అవసరార్ధులను ఆదుకునే సంస్థ లయన్స్ సంస్థ



**జనగామ బ్యూరో , జూలై 24,( జనం సాక్షి )** సమాజంలో అవసరార్ధులను ఆదుకునే సంస్థ లయన్స్ అని, అలాగే లయన్స్ సంస్థ లో సభ్యులుగా చేరి సేవాకార్యకమాల్లో పాల్గొనడం వలన వచ్చే సంతృప్తి వెల కట్టలేనిదని జిల్లా 320 ఎఫ్ మొదటి ఉప గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. స్థానిక గ్లోరీ ఫంక్షన్ హాల్ లో మిలీనియం క్లబ్ అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ బాబు అధ్యక్షతన జరిగిన లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం 23 వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తదుపరి నూతన కార్యవర్గ అధ్యక్షునిగా గాదె నర్సింహులు కార్యదర్శి గా వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారిగా బండ బిక్షపతి మరియు కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజం లో ఉన్నపేదరికాన్నిరూపుమాపడానికి లయన్స్ సభ్యు లు అందరు చేయుతనివ్వాలని కోరారు. జిల్లా రెండవ ఉప గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి , పూర్వ గవర్నర్ కన్నా పరశురా ములు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుచూ క్లబ్ జిల్లా సేవ కార్యకమాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఛైర్మెన్ గా ఏనుగు నర్సి రెడ్డి ప్రోగ్రాం కో ఛైర్మెన్ గా దాసరి సుమన్ వ్యవహరించారు. కార్యకమం లో రీజియన్ చైర్మెన్ చందుపట్ల రవీందర్ రెడ్డి , జోన్ ఛైర్మెన్ రంగరాజు ప్రవీణ్ కుమార్, పూర్వ రీజియన్ ఛైర్మెన్ లు కొర్రెముల యాదగిరి, శ్రీరామ్ శ్రీనివాస్ , దోర్నాల వెంకటేశ్వర్లు క్లబ్ ప్రతినిదులు కర్రే కృష్ణ, కడకంచి మధు, ఎం . అశోక్ కుమార్, బిక్షపతి, కర్రే శ్రీనివాస్ , యాట వెంకటేశ్వర్లు, ఎం మహేందర్ రెడ్డి, జిల్లా శ్రీనివాస్,ఎం. పూర్ణ చందర్, కోడం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, కామిని ప్రసాద్, కిషోర్, గట్టు దామోదర్, వివిధ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు .

## మండల సమస్యలపై భాజపా పోరాటం చేస్తుంది



**కాసిపేట జులై 24(జనం సాక్షి)**మండలంలో నెలకొన్న సమస్యలపై భాజపా నిత్య పోరాటం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు సురం సంపత్ కుమార్ అన్నారు. కాసిపేట మండలం మండల కార్యవర్గ సమావేశాన్ని చిన్నధర్మారం గ్రామంలో కాసిపేట మండల అధ్యక్షుడు సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పుల్లుగం తిరుపతి' మండల ఇన్చార్ కేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లికార్జున్ హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి గారు మరియు మండల ఇంచార్జ్ కేశవరెడ్డి కాసిపేట మండలంలో ఉన్న సమస్యలు గురించి చర్చించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. కాసిపేట మండలపదాధికారులు బిజెపి కార్యకర్తలు చెప్పిన సమస్యలపై సమస్యలు రాసుకుని తీర్మానం చేయడం జరిగింది తెలిపారు.అనంతరం బీజేఎంవై మండల అధ్యక్షుడిగా మెస్రంతిరుపతి ని నియమించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసన్న, బాలరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి అరవింద్, మండల ఉపాధ్యక్షులు బాకీ కిరణ్, మండల సెక్రెటరీ వెంకటేష్, మండల నాయకులు రామటంకి వినయ్, నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు తిరుపతి, నాయ కులు విష్ణువర్ధన్, సాయి, అనిల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## వానోస్తే ఇంతే మరిపాఠశాల దుస్థితి స్పందించాలి ప్రజాప్రతినిధులు

**బెల్లంపల్లి, జులై 24, (జనంసాక్షి )**వానోస్తే ఇంతే మరి. అది పాఠశాల తరగతి గదే అయినా గొడుగు లేకుండా గదిలో ఉండలేం. ఇలా ఉంది పరిస్థితి పాఠశాల తరగతి గది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెబుతున్న అధికారులు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కుశ్నపల్లి హైస్కూల్ దుస్థితి ఇది. కుశ్నపల్లి హైస్కూల్ ఎనిమిదవ తరగతి గది పైన స్లాబ్ పగిలి పోవడంతో వర్షం నీరు తరగతి గదిలో వస్తుంది. వర్షం కురవడం వల్ల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఐఎఫ్పీ టీవీ చెడిపోయిండి. తరగతి గదిలో కనీసం విద్యార్థులు కూడా గొడుగు లేకుండా కూర్చునే పరిస్థితి లేదు. పాఠశాలకు అయిదు తరగతులు ఉన్నప్పటికీ మూడు గదులు మాత్రమే ఉండటంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సమైఖ్య వాక్ ఫౌండేషన నిర్వాహకులు డాక్టర్ వన్నాల



**వరంగల్ ఈస్ట్, జూలై 24 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా – న్యూ శాయంపేట, హంటర్ రోడ్డు లో బిసి నేత హాస్టల్ నందు సమైక్య వ్యాక్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి – బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటంమణ,అశ్విన్ ఆరోగ్య ఆశ్రమం ఆధ్వర్యంలో పది రోజుల వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గత పది రోజులుగా ఉచిత వైద్య శిబిరానికి వేలాది మంది, దీర్ఘకాలిక రోగులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు శిబిరానికి హాజరై, తగు వైద్య సేవలను వినియోగించుకున్నారు. చివరి రోజు అయిన ఈ వైద్య శిబిరానికి సమైక్య వ్యాక్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరై ఇలాంటి వైద్య శిబిరాలు మునుముందు నిర్వహించేందుకు మా సమైక్య వ్యాక్ ఫౌండేషన్ సంస్థ ఎప్పుడు వెనుకాడదు అని తెలిపారు. వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారుగా ఏడు వందలపై చిలుక కుటుంబాలకు నెలకు పది కిలోల నాణ్యమైన బియ్యం. పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి. వారి కంటిచూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. అంతేకాకుండా తల్లి, తండ్రి కోల్పోయిన అనాధ పిల్లల చదువులకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన ఇంటెన్షిప్ వైద్యులకు డాక్టర్ వన్నాల వెంకటరమణ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు తాళ్ల సమ్మయ్య, విజయేందర్ కుమార్, అమిత్ కుమార్ మరియు వీరితోపాటు పదిమంది వైద్యుల బృందం పాల్గొన్నారు. వీరందరూ రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మరియు తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారు

## ఇందిరా మహిళ కాంటీన్ ఏర్పాటుకు చర్యలు

**● నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ ఎంజీఎం జూలై 24 (జనంసాక్షి):** ఇందిరా మహిళ కాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా అధికారులతో ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమ అమలు పై ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా మహిళలకు ఆర్థిక



పరిపుష్టిని కలిగించి వారి ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్వయం సహాయక మహిళా బృందాలను ప్రోత్సహించి వారికి ఫుడ్ ప్రాసెసింగ్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారి ద్వారా క్యాంటీన్ల ఏర్పాటు ను ప్రోత్సహించడం జరుగుతుందని ఇందులో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయం కాశీబుగ్గ కాజీపేట సర్కిల్ కార్యాలయాల తో కలిపి బల్దియా వ్యాప్తం గా 5 క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనను సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా తొలి దశ లో భాగంగా సుమారు 30 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు కు సభ్యులకు సి ఓ లు అవగాహన కలిగించి వారి చే యూనిట్ల ఏర్పాటు కు చొరవ చూపడం తో పాటు ఎస్ హెచ్ జీ సభ్యులకు ఉపాధి అందించడానికి వివిధ ఉత్పత్తుల తయారీ లో శిక్షణ అందించడానికి శాశ్వతం గా కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ టి ఎం సి రమేష్ సి ఓ లు సకినాల రమేష్ శ్రీలత అలీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**నల్లబెల్లి జులై 24 (జనం సాక్షి):** రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి జిల్లా నాయకుడు గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాణా ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయి నుండి పార్టీ ఎదుగుదల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, బచ్చు వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు పెరుమండ్ల కోటి, యువ మోర్చా అధ్యక్షుడు సుధగాని ప్రమోద్, దళిత మోర్చా అధ్యక్షుడు కామెర పాపయ్య, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దినకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**మహా ముత్తారం జూలై 24( జనం సాక్షి) :** మండల కాంగ్రెస్ నాయకులు ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవాలి ఆధ్వర్యంలో,మహాముత్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన మొక్క వెంకటేశ్వర్లు, దినకర్మ లో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోమహా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, సింగారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముక్క నరసయ్య, వారితో పాటు బోర్ల గూడెం మాజీ ఎంపిటిసి వావిళ్ల పాపయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం



**వరంగల్ ఈస్ట్, జూలై 24 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభోనిపేట లో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జిటిఏ) వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ యాజమాన్యంలో పదోన్నతి పొందిన సుమారు 40 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. పదోన్నతి ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు మరింత మెరుగైన విద్య బోధన ఉత్సాహంతో చేయుటకు వీలవుతుందని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసం ప్రభాకర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి , మట్టెవాడ హెచ్ఎం అరుణ చార్బొలి ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి, జి టి ఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరచారి , కోశాధికారి రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్ బిల్లా కోటేశ్వర్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు వెంకటేశం, వరంగల్, ఖిలా వరంగల్ మండలాల కార్యవర్గ సభ్యులు, మరియు సన్మాన గ్రహీతలు, వివిధ పాఠశాలల పలువురు హెచ్ఎంలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి మైక్‌సెట్ వితరణ



**ఏటూరునాగారం, జులై 24(జానంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1979-2002 తెలుగు టీచర్ గా విధులు నిర్వహించిన పానుగంటి వరలక్ష్మి ఏటునాగారంలో చేసిన పిల్లలందరూ నా పిల్లలే అనే భావనతో జిల్లా పరిషత్ హై స్కూల్లో బ్యాండ్ మేళంతో పాటు, మన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించి వరాలు ఇచ్చే వరలక్ష్మి అనిపించుకున్నారు. ఈ సందర్భంగా పెండాల ప్రభాకర్ మాట్లాడుతూ 37 సంవత్సరాల తర్వాత మాకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి మా అమ్మని కలవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఏటూరు నాగారంలో అందించిన తన సర్వీస్ అంతా ఎంతోమంది విద్యార్థులకు ఉన్నతమైన స్థానములో నిలబెట్టడం మా అందరికీ అదృష్టం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాయినీ మహేష్, నూతి రమేష్, ముంద్రాతి రాజశ్రీ, సాయిని సింధు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం



**చిట్యాల జులై 24 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అడుగడునా తీవ్ర అన్యాయం జరిగిందని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు గెలిచినా ప్రయోజనం లేకుండా పోయింది.అందులో ఇరువురు కేంద్ర మంత్రులు గా వున్నారు. ప్రజలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పట్ల పూర్తి అసంతృప్తి లో వున్నారు.పక్కన గల ఆంధ్ర ప్రదేశ్ కి 15,000 కోట్లు కేటాయించి మనకు మొండి చెయ్యి చూపడం సరి అయింది కాదు.గతం లో కూడా తెలంగాణకు నిరాశే ఎదురైంది.అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు కేటాయించక కేవలం బీహార్,ఆంధ్ర ప్రదేశ్, బెంగాల్, ఈశాన్య ప్రాంతాలకు అధిక కేటాయింపులు జరిపి తెలంగాణాను విస్మరించడం బాధాకరమని బండి సుదర్శన్ గౌడ్ ఆరోపించారు.

## బయ్యారం ఉక్కు పరిశ్రమకు మోక్షం లభించేనా?

**బీఎస్పీ నాయకులు అజ్మీర వెంకన్న నాయక్**



**బయ్యారం, జూలై 24 (జనంసాక్షి):** బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయక్ పత్రికా సమావేశం ఏర్పాట్లు చేయగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రం బడ్జెట్ లో తెలంగాణకు మళ్ళీ మొండి చేయి చూపించారని,మూడుసార్లు అధికారంలో ఉన్నప్పటికీ,కేంద్ర ప్రభుత్వం 3.0 అనుకుంటూ తెలంగాణకు ప్రతి సారి నిరాశ పరుస్తూనే ఉందని మండిపడ్డారు.పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ లోని వెనుకబడినటువంటి ఏజెన్సీ జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం గతం లో పేరుకే చెప్పారని, ఇప్పటివరకు డబ్బులు కేటాయించలేదని ఆయన అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్టిల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రకారం ఎన్నో సంవత్సరాలుగా స్థానిక ప్రజలకు ఊరట ను కలిగిస్తుందో అని ఎద్దేవా చేశారు. ఈసారి కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ లో తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రఘునాథపల్లి, జూలై 25 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్‌లి గారి జన్మదిన సందర్బంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం నందు కేకు కట్టింగ్ చేసి పండ్ల పంపిణి చేసి కెటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జనగాం జిల్లా ఏఎంసీ వైస్ చైర్మన్ మూసిపట్ల విజయ్, బానాజీపేట మాజీ సర్పంచ్ గైనీ శ్రీనివాసు, మండల సీనియర్ నాయకులు గూడ కిరణ్, జనాగం జిల్లా ఏఎంసీ మాజీ డైరెక్టర్ శివరాత్రి రాజు, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, యాకయ్య, సురేష్, రఘు,రాజు, బాలరాజు, శ్రీను, రోహిత్, పార్టి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి,జూలై 24 (జనం సాక్షి) :** మండలంలోని ముల్కనూర్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేకతను సాధించుకున్న ఉద్యమ నేత టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం, కొప్పూరు గ్రామ శాఖ అధ్యక్షులు రచ్చ సంపత్, బిఆర్ఎస్ నాయకులు గుడికందుల రాజు, జనగాని సమ్మయ్య, మాడుగుల రమేష్, తాళ్లపల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



**ఏటూరునాగారం, జులై 24(జనంసాక్షి) :** డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలనీ ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ సూచనల మేరకు మాదకద్రవ్యాలు, యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడకాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.